
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 108 | బుధవారం 5 ఆగస్టు 2026 | పేజీలు : 4 | వెల : 3/-

# చంద్రబాబు పాలన రైతులకు హానికరం



పొగాకు రైతులను వెంటనే ఆదుకోవాలి

వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాలి

తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో పర్యటించిన మాజీ సీఎం వైయస్ జగన్








**(అంకుశం, దేవరపల్లి, ఆగస్టు 5)**

రైతులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. అధికారంలోకి రాగానే రైతులకు రెట్టింపు సాయం చేస్తాం అని చంద్రబాబు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేశారని ధ్వజమెత్తారు. తీవ్ర ప్రతికూల పరిస్థితుల మధ్య నష్టపోతున్న పొగాకు రైతులతో స్వయంగా మాట్లాడేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో పర్యటించారు. స్థానిక పొగాకు కొనుగోలు కేంద్రం సందర్శించిన ఆయన, కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖిలో పాల్గొన్న ఆయన, పొగాకు పంట సాగు, గిట్టుబాటు ధర, కొనుగోళ్లు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర వివరాలు - మిగతా2లో

## లాయర్ల రక్షణ బిల్లు రూపకల్పనకు గ్రీన్ సిగ్నల్

**- న్యాయ కార్యదర్శిని ఆదేశించిన న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**- రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున రూ. 46.92 కోట్లు ఆర్థిక సాయం**



(అంకుశం, అమరావతి, ఆగస్టు 5): ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల రక్షణ బిల్లు-2026( ఏపీ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్ -2026)ను రూపొందించడానికి కూటమి ప్రభుత్వం కార్యాచరణ చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు ముసాయిదాను వీలైనంత త్వరగా తయారు చేయాలని న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికార యంత్రాంగం తో యుద్ధ ప్రాతిపదికన చర్చించి ముసాయిదా రూపకల్పనకు కార్యాచరణ చేపట్టాలని న్యాయశాఖ కార్యదర్శి కి సూచన చేసినట్లు మంత్రి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముసాయిదా బిల్లు తయారైన వెంటనే తదుపరి చర్యల కోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తో పాటు ఆర్థిక శాఖ రిమార్కులను పరిగణలోకి తీసుకొని బిల్లు ఆమోదం కోసం మంత్రి మండలి సమావేశం ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని మంత్రి తెలిపారు.న్యాయవాదు ల సంక్షేమానికి, రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు ప్రకారం మొత్తం రూ. 46.92 కోట్లు ఆర్థిక

## విశాఖ సమగ్రాభివృద్ధికి మైక్రో ప్లానింగ్

వీఈఆర్ ప్లానింగ్ కోసం ఆంధ్రా యూనివర్శిటీ సేవలు

విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల సమీక్షలో సీఎం చంద్రబాబు




**(అంకుశం, అమరావతి, ఆగస్టు 5):**

విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ రీజియన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను, అన్ని రంగాలను పరిగణనలోకి తీసుకుంటూ పూర్తి స్థాయి అభివృద్ధి ప్రణాళిక చేయాలని సూచించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో విశాఖ ఎకనమిక్ రీజియన్ - వీఈఆర్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం సమీక్షించారు. విశాఖ రీజియన్ పరిధిలో కొత్త ప్రాజెక్టులు..సీఆర్జెడ్ రీ-క్లాసిఫికేషన్, వైజాగ్ బే సిటీ, బే-సిటీ అథారిటీ ఏర్పాటు వంటి అంశాలపై సీఎం సమీక్షించారు. వీఈఆర్ పరిధిలో మొత్తంగా రూ. 9.50 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు - మిగతా2లో

## సీమ త్రాగునీటి కోసం శ్రీశైలం నుండి నీటి విడుదల

**- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు**



(అంకుశం, అమరావతి, ఆగస్టు 5): ఎల్ నినో నేపథ్యంలో, 2027 జూన్ వరకు శ్రీశైలం జలాలను, తాగునీటి కోసం భద్రపరచుకోవాలని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం నాటికి శ్రీశైలం వద్ద ఉన్న 119 టిఎంసిలకు తోడు, రాబోయే 10 రోజులలో మరొక 100 టిఎంసిల వరకు ఇన్ ఫ్లో రావచ్చని అంచనా వేస్తున్నాం.

కృష్ణా జలాల్లో మన ఎపి 63 శాతం వాటాను ప్రధమంగా త్రాగునీటికే ప్రాధాన్యత ఇస్తున్నాం. శ్రీశైలం రిజర్వాయర్ నీటిని ఎల్ నినో దృష్ట్యా, ప్రధమ ప్రాధాన్యతగా త్రాగునీటికి విడుదల చేస్తున్నాం. హంద్రీనీవా పరిధిలోని రిజర్వాయర్స్ త్రాగునీటి అవసరాల కోసం, 13 టిఎంసిలు అవసరం. పోతిరెడ్డిపాడు పరిధిలోని రిజర్వాయర్లకు త్రాగునీటి కోసం, 10 టిఎంసిలు రేపటి నుండి విడుదల చేస్తున్నాం. తెలుగుగంగ ద్వారా చెన్నై త్రాగునీటికై 10 టిఎంసిల నీరు విడుదల చెయ్యవలసి ఉంది. నాగార్జున సాగర్, రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ పరిధి త్రాగునీటికి 32 టిఎంసిలు అవసరం. వారం, వారం సమీక్ష చేసుకుని ఎల్ నినో విపత్తును ఎదుర్కొనే విధంగా వర్షాలు, వరదలు ఆధారంగా ప్రణాళికా బద్దంగా చర్యలు చేపడతాం అని మంత్రి వెల్లడించారు.

జిల్లాల కలెక్టర్లు, ఇరిగేషన్, రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ నీటి భద్రతకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# చంద్రబాబు పాలన రైతులకు హానికరం

-మొదటిపేజీ తరువాయి

ఆరా తీశారు. రైతుల సమస్యలు, ఇబ్బందులపై వారితో నేరుగా చర్చించిన వైయస్ జగన్, అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు.

ఈ సందర్భంగా వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే..:

అన్నింటా విధ్వంసం. ప్రశ్నిస్తే అరెస్టులు. ఈ 26 నెలల చంద్రబాబునాయుడు పాలనలో ఈరోజు అన్ని వర్గాలు నష్టపోయిన పరిస్థితులు కనిపిస్తాయి. ఈరోజు చంద్రబాబు పరిపాలన లో ఏం జరుగుతోంది అంటే, విద్య, వైద్యం, వ్యవసాయం, పారిశ్రామిక రంగాలు.. అన్నింటిలోనూ విధ్వంసమే కనిపిస్తోంది. ఇంకా చంద్రబాబునాయుడు పరిపాలనలో పొద్దుట లేచినప్పటి నుంచి మనకు కనిపించేది ఏమిటి అంటే.. ఎవరైనా అన్యాయం అయిపోయిన పరిస్థితులలో ప్రశ్నిస్తే, అక్రమ కేసులు. అక్రమ అరెస్టులు. ఇవి మాత్రమే చంద్రబాబునాయుడు పరిపాలనలో మనకు కనిపిస్తాయి. చంద్రబాబు పార్టీ అంటే వెన్నుపోటు పార్టీ. ఈ వెన్నుపోటు పార్టీ వల్ల రాష్ట్రానికి, ప్రజలకు బాధ తప్ప ఇంకేమైనా ఉందా అని అడుగుతున్నారు. రాష్ట్రంలో ఇవాళ వ్యవసాయ రంగాన్ని తీసుకోండి. 67 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న నేపథ్యంలో 26 నెలలు కనీసం ఏ పంటకైనా కూడా గిట్టుబాటు ధరలు వచ్చాయా అని అడుగుతున్నాను. 26 నెలలుగా వరి, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తి, పెసర్లు, సజ్జలు, మిర్చి, పొగాకు, టమోటా, చీనీ పంటకు కానీ.. చివరకు మామిడి రైతులకు కూడా గిట్టుబాట్యు ధర రాని పరిస్థితి. ఇవాళ ఇక్కడికి వచ్చి నేను పొగాకు రైతుల ఆక్రందనల మధ్య నిలబడి ఉన్నా. ఈ పొగాకు రైతులు సంబంధించిన పంటను తీసుకున్నా, ఇవాళ కనిపిస్తున్నది ఏమిటి అని అంటే సంక్షోభమే. రైతులు ఇవాళ రోడ్డు ఎక్కుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఆత్మహత్య చేసుకున్నా కనీస పరామర్శ లేదు. నా కళ్ల ఎదుటే జంగారెడ్డిగూడెం సమీపంలోని బుట్టాయిగూడెం మండలానికి చెందిన వెంకటేశ్వరరావుగారి కుటుంబం నిలబడి ఉంది. పది



ఎకరాల్లో సాగు చేసి, గిట్టుబాటు ధర రాక, పంటను అమ్ముకోలేక ఆ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన భార్య ఈ రోజు నా ఎదుట నిలబడి ఉంది. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి ఒక్క ఎంపీ కానీ, ఒక్క ఎమ్మెల్యే కానీ, ఒక్క మంత్రి కానీ వెళ్లలేదు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నా కనీసం పరామర్శ కూడా చేయని ప్రభుత్వం ఇది. నాడు పొగాకుకు అత్యధికంగా రూ.411. ఇప్పుడు కేవలం రూ.214 మాత్రమే. ఒక్కసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పరిస్థితిని గుర్తు చేసుకుందాం. 2023--24లో రాష్ట్రవ్యాప్తంగా ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలు కలిపి పొగాకు సగటు ధర కిలోకు రూ.289 లభించింది. అత్యధిక ధర కిలోకు రూ.411 వరకు నమోదైంది. ఇవి నేను చెబుతున్న లెక్కలు కావు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) 2025, జనవరి 1న అధికారికంగా విడుదల చేసిన గణాంకాలు ఇవి.

ఇప్పుడు పరిస్థితి ఏమిటని చూస్తే.. ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలు కలిపి రాష్ట్రంలో పొగాకు కిలో సగటు ధర కేవలం రూ.214 మాత్రమే. అంటే ఒకప్పుడు రూ.289 వచ్చిన చోట ఇప్పుడు రూ.214 మాత్రమే వస్తోంది. అంటే ప్రతి కిలోపై రైతు సుమారు రూ.75 నష్టపోతున్నాడు.

ఇదే ఉత్తరాది ప్రాంతంలో, ఇదే దేవరపల్లి ప్రాంతంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 2023--24లో పొగాకు కిలో సగటు ధర రూ.326 ఉండేది. ఇప్పుడు అదే ప్రాంతంలో ఆ సగటు ధర కేవలం రూ.236కి పడిపోయింది. రైతులు నమ్మి పంట వేస్తే, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?. టొబాకో బోర్డు లిఖితపూర్వకంగా 142 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీని నమ్మి రైతులు పంట వేశారు. కానీ చివరకు కొనుగోలు చేసింది కేవలం 47.3 మిలియన్ కిలోలు మాత్రమే. అంటే హామీ ఇచ్చిన పరిమాణంలో కేవలం 33 శాతం మాత్రమే కొనుగోలు చేశారు. 105 రోజుల వేలం ప్రక్రియ ముగిసిపోయినా రైతుల వద్ద ఇంకా పెద్ద మొత్తంలో పొగాకు నిల్వలు ఉన్నాయి. ఇది రైతులకు ఎంతటి దుర్భర పరిస్థితిని తీసుకొచ్చిందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.

## వరలక్ష్మీ వ్రతానికి తిరుచానూరులో విస్తృత ఏర్పాట్లు

**భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలి : టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు**



**అంకుశం న్యూస్ తిరుపతి ఆగస్టు 5** తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో ఈ నెల 21న జరగనున్న పవిత్ర శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవం సందర్భంగా పాల్గొనే వేలాది మంది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు విస్తృతంగా చేపట్టాలని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు అధికారులను ఆదేశించారు. బుధవారం తిరుమలలోని చైర్మన్ క్యాంపు కార్యాలయంలో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయ అధికారులు, అర్చకులు చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, అన్నప్రసాదాల పంపిణీ, సక్రమమైన క్యూ లైన్లు, భద్రత, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, ట్రాఫిక్ నియంత్రణ తదితర ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని సూచించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో భక్తిశ్రద్ధలతో వ్రతంలో పాల్గొనేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు.అదేవిధంగా శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, వ్రతం నిర్వహించే ఆస్థాన మండపాన్ని సుందరమైన పుష్పాలంకరణలతో శోభాయమానంగా అలంకరించి, మహోత్సవానికి తగిన ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. అనంతరం చైర్మన్ దంపతులకు ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందజేశారు. ఆలయ డిప్యూటీ ఈవో హరీంద్రనాథ్ పట్టువస్త్రాలు సమర్పించి, శ్రీ వరలక్ష్మీ వ్రత మహోత్సవ ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాబు స్వామి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఆలస్యం చేస్తే చాలా కష్టం..

దేశంలో జనన మరణాల నమోదు ప్రక్రియను మరింత పటిష్ఠం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన కీలక బిల్లుకు పార్లమెంట్ ఆమోద ముద్ర వేసింది. జనన మరణాల నమోదు (సవరణ) బిల్లు–2026కు మంగళవారం రాజ్యసభ ఆమోదం తెలిపింది. లోక్‌సభలో ఇదివరకే ఆమోదం పొందిన ఈ బిల్లు, త్వరలోనే చట్టరూపం దాల్చనుంది. కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. తాజా సవరణల ప్రకారం, జనన లేదా మరణ ధ్రువీకరణ పత్రాలను ఆలస్యంగా నమోదు చేయాలంటే కఠిన నిబంధనలు వర్తిస్తాయి. ఘటన (పుట్టిన లేదా మరణించిన) జరిగిన ఏడాది తర్వాత (రెండేళ్ల లోపు) నమోదు చేయాల్సి వస్తే జిల్లా మేజిస్ట్రేట్ లేదా సబ్–డివిజనల్ మేజిస్ట్రేట్ నుంచి ముందస్తు అనుమతి పొందడం తప్పనిసరి. ఒకవేళ రెండేళ్లు దాటిన పక్షంలో, ఫస్ట్ క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఉత్తర్వులు ఉంటేనే రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుంది. ఈ సందర్భంగా మంత్రి నిత్యానంద రాయ్ మాట్లాడుతూ, జనన మరణాలను నిర్ణీత సమయంలోగా నమోదు చేయడాన్ని ప్రోత్సహించడంతో పాటు, తప్పుడు సమాచారం, అవకతవకలను అరికట్టడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశమని స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 3.5 లక్షల రిజిస్ట్రేషన్ యూనిట్లు అందుబాటులో ఉన్నాయని, 2014లో 86.6 శాతంగా ఉన్న జననాల నమోదు 2024 నాటికి 99 శాతానికి పైగా చేరిందని ఆయన వివరించారు. అదేవిధంగా మరణాల నమోదు 72.5 శాతం నుంచి 99.4 శాతానికి పెరిగిందని మంత్రి వెల్లడించారు. బిల్లుపై జరిగిన చర్చలో భాగంగా బీజేపీ ఎంపీ దర్శన సింగ్ మాట్లాడుతూ, ఈ కొత్త సవరణలు వ్యవస్థను మరింత సరళంగా, పారదర్శకంగా మారుస్తాయని కొనియాడారు. అయితే, రెండేళ్ల తర్వాత జ్యుడీషియల్ మేజిస్ట్రేట్‌ను ఆశ్రయించాలనే నిబంధనపై బీజేడీ ఎంపీ డాక్టర్ సంతృప్త్ మిశ్రా కొంత ఆందోళన వ్యక్తం చేశారు. ఇది ఇప్పటికే పనిభారంతో ఉన్న న్యాయస్థానాలపై మరింత ఒత్తిడి పెంచుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. వైసీపీ, కాంగ్రెస్, తృణమూల్ కాంగ్రెస్, బీఆర్ఎస్, అన్నాడీఎంకే సహా పలు పార్టీల సభ్యులు ఈ బిల్లుకు మద్దతు తెలిపారు.

## సరిహద్దులో చైనా శతఘ్నులను మోహరించిన పాకిస్థాన్

భారత సరిహద్దు వెంబడి చైనా తయారీకి చెందిన దాదాపు 250 ఎస్‌హెచ్–15 శతఘ్నులను పాకిస్థాన్ మోహరించినట్లు వెలువడిన వార్తలపై భారత్ తీవ్రంగా స్పందించింది. జాతీయ ప్రయోజనాలను కాపాడుకోవడానికి 'అవసరమైన ప్రతి చర్య' తీసుకుంటామని మంగళవారం స్పష్టం చేసింది. సరిహద్దు ఉగ్రవాదాన్ని భారత్ ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోదని, దేశ రక్షణకు తాము సర్వసన్నద్ధంగా ఉన్నామని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ తేల్చిచెప్పారు. చైనాకు చెందిన 'నొరింకో' సంస్థ నుంచి 236 ఎస్‌హెచ్–15 శతఘ్నుల కొనుగోలుకు పాకిస్థాన్ 2019లో ఒప్పందం కుదుర్చుకుంది. 2022 నుంచి వీటి సరఫరా ప్రారంభం కాగా, భారత్ సరిహద్దులకు ఎదురుగా ఉన్న గుజ్రాన్‌వాలా, సియాల్‌కోట్, జలాల్‌పూర్ జట్టాన్ సెక్టార్లలో వీటిని మోహరించారు. ముఖ్యంగా షకర్‌గఢ్ బల్జ్ సమీపంలో వీటిని అధికంగా కేంద్రీకరించారు. రాకెట్ సాంకేతికత సాయంతో ఇవి 50 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను సైతం ఛేదించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి. గతంలో జరిగిన 'ఆపరేషన్ సిందూర్'ను ఈ సందర్భంగా ప్రస్తావించిన జైస్వాల్, ఆనాడు పాకిస్థాన్‌కు తగిన బుద్ధి చెప్పామని గుర్తుచేశారు. మరోవైపు, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో (పీవోకే) ఇటీవల నిర్వహించిన స్థానిక ఎన్నికలను ఆయన 'పూర్తి బూటకం'గా అభివర్ణించారు. ప్రజల అసమ్మతిని అణచివేసేందుకు పాకిస్థాన్ బలప్రయోగం చేస్తోందని, జూన్ నుంచి ఇప్పటివరకు సుమారు 90 మంది పౌరులు మరణించారని ఆరోపించారు. తమ భూభాగంలోని ఉగ్రవాద స్థావరాలను తక్షణమే నిర్మూలించాలని ఆయన పాకిస్థాన్‌ను డిమాండ్ చేశారు.

## 'ఆ వాహనాలకు నో పెట్రోల్'

థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకుండా పెద్ద సంఖ్యలో వాహనాలు రోడ్లపై తిరగడాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం తీవ్రంగా పరిగణించింది. విచారణలో భాగంగా మంగళవారం కీలక తీర్పు వెలువరించింది. ఆ విధానాన్ని అరికట్టేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని ఆదేశించింది. థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ లేకపోతే పెట్రోల్ బంకుల్లో ఇంధనాన్ని నిరాకరించేలా ఓ పైలట్ ప్రాజెక్టు రూపొందించాలని జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ ప్రశాంత్‌కుమార్ మిశ్రా ధర్మాసనం దిశానిర్దేశం చేసింది. దేశంలోని రహదారులపై తిరుగుతున్న వాటిలో సగానికిపైగా వాహనాలకు బీమా లేకపోవడం ఆందోళన కలిగించే విషయమని అభిప్రాయపడింది. అయితే పైలట్ ప్రాజెక్ట్ ద్వారా బీమా లేని వాటికి బంకుల్లో ఇంధనం నిరాకరించడం వల్ల రెండు ప్రయోజనాలు ఉంటాయని సుప్రీం కోర్టు పేర్కొంది. బీమా లేని వాహనాలను గుర్తించడం, మరోవైపు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉందా?లేదా అనే విషయం యజమానులకు తెలియజేయడంలో దోహదపడుతుందని పేర్కొంది. జాతీయ రహదారులపై భారీ సంఖ్యలో చోటుచేసుకుంటున్న రోడ్డు ప్రమాదాలు, టోల్ ప్లాజాల వద్ద ఏర్పడుతున్న పొడవైన క్యూల ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకున్న సుప్రీంకోర్టు, ఇటువంటి కారిడార్లలో పైలట్ ప్రాజెక్టులను అమలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించింది.

## 'అభిజిత్ దీప్కేకు జడ్ ప్లస్ భద్రత కల్పించాలి'

కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజిత్ దీప్కేకు జడ్ –ప్లస్' భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం 'కాస్ట్రైబ్ మహాసంఘ్' ఫెడరేషన్ డిమాండ్ చేసింది. భద్రత కల్పించకపోతే నరేంద్ర దభోల్కర్, గోవింద్ పన్సారేల మాదిరిగానే ఆయన కూడా హత్యకు గురయ్యే ప్రమాదం ఉందని వారు హెచ్చరించారు. దీప్కే ప్రాణాలకు ముప్పు ఉందని వారు తెలిపారు. "అభిజిత్ దీప్కే విద్యా రంగంలోని కుంభకోణాలు, అవినీతికి వ్యతిరేకంగా గళం

## విశాఖ సమగ్రాభివృద్ధికి మైక్రో ప్లానింగ్

-మొదటిపేజీ తరువాయి

వచ్చేందుకు అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ. 5.30 లక్షల కోట్ల పెట్టుబడులు, అలాగే రూ. 3.50–4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ వంటివి విశాఖ, ఉత్తరాంధ్ర కేంద్రంగా వచ్చిన అంశాన్ని అధికారులు ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఇప్పటికే విశాఖలో ఐటీ, డేటా సెంటర్ల సహా వివిధ రంగాలకు చెందిన ఎకో సిస్టం ఏర్పాటైందని..దీనికి అనుగుణంగా వీఈఆర్ డెవలప్మెంట్ ప్లాన్ సిద్ధం చేస్తున్నామని...బేసిటీ ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేపట్టేలా ప్రణాళికలను సిద్ధం చేసినట్టు అధికారులు సీఎం చంద్రబాబుకు తెలిపారు. వీఈఆర్ పరిధిలో ఉన్న 6 అర్బన్ డెవలప్మెంట్ అథారిటీల్లో అద్భుతమైన అభివృద్ధి జరగాలి. ఈ ప్రాజెక్టును వినియోగించుకుని ప్రతి ప్రాంతంలోనూ మౌలిక సదుపాయాల కల్పన పూర్తి స్థాయిలో జరగాలి. స్థానిక ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనులు చేపట్టాలి.. ప్రాజెక్టులను రాబట్టాలి. పెట్టుబడుల సాధన ద్వారా వివిధ రంగాల్లో ఉద్యోగాలను కల్పించే దిశగా చర్యలు చేపట్టాలి. ఈ మేరకు స్థానికంగా ఉండే యువతకు స్కిల్స్ అప్ గ్రేడ్ చేయాలి. కోస్టల్ మేనేజ్మెంట్ ప్రణాళికలకు అనుగుణంగా ప్రాజెక్టులు చేపట్టాలి. పరిశ్రమలు, టౌన్ షిప్ ఎకో సిస్టమ్, టూరిజం ప్రాజెక్టులను అందుబాటు లోకి తీసుకురావాలి. దీంట్లో భాగంగా పీపీపీ ప్రాజెక్టులను అమల్లోకి తీసుకురావడం తోపాటు.. వాటికి వీజీఎఫ్ స్కీం అమలు చేసే అంశాలను పరిశీలించండి. అని ముఖ్యమంత్రి అన్నారు. ఈ సమీక్షకు సీఎస్ సాయి ప్రసాద్, ఆర్థిక, పరిశ్రమలు, పురపాలక, అటవీ, ఇంధన, పర్యాటక, విద్య, వైద్య శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## లాయర్ల రక్షణ బిల్లు రూపకల్పనకు గ్రీన్ సిగ్నల్

**న్యాయ కార్యదర్శిని ఆదేశించిన న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున రూ. 46.92 కోట్లు ఆర్థిక సాయం**

(అంకుశం, అమరావతి, ఆగస్టు 5): ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల రక్షణ బిల్లు–2026( ఏపీ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్ –2026)ను రూపొందించడానికి కూటమి ప్రభుత్వం కార్యాచరణ చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకుముసాయిదాను వీలైనంత త్వరగా తయారు చేయాలని న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికార యంత్రాంగం తో యుద్ధ ప్రాతిపదికన చర్చించి ముసాయిదా రూపకల్పనకు కార్యాచరణ చేపట్టాలని న్యాయశాఖ కార్యదర్శి కి సూచన చేసినట్లు మంత్రి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముసాయిదా బిల్లు తయారైన వెంటనే తదుపరి చర్యల కోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తో పాటు ఆర్థిక శాఖ రిమార్కులను పరిగణలోకి తీసుకొని బిల్లు ఆమోదం కోసం మంత్రి మండలి సమావేశం ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని మంత్రి తెలిపారు.న్యాయవాదు ల సంక్షేమానికి, రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు ప్రకారం మొత్తం రూ. 46.92 కోట్లు ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు.


## లాయర్ల రక్షణ బిల్లు రూపకల్పనకు గ్రీన్ సిగ్నల్

**– న్యాయ కార్యదర్శిని ఆదేశించిన న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**– రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు రూ. 4 లక్షల చొప్పున రూ. 46.92 కోట్లు ఆర్థిక సాయం**

(అంకుశం, అమరావతి, ఆగస్టు 5): ఆంధ్రప్రదేశ్ న్యాయవాదుల రక్షణ బిల్లు–2026( ఏపీ అడ్వకేట్స్ ప్రొటెక్షన్ బిల్ –2026)ను రూపొందించడానికి కూటమి ప్రభుత్వం కార్యాచరణ చర్యలకు ఉపక్రమించింది. ఈ మేరకు
ముసాయిదాను వీలైనంత త్వరగా తయారు చేయాలని న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవికి న్యాయ, మైనారిటీ శాఖల మంత్రి ఎన్ఎండి ఫరూక్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ మేరకు సంబంధిత అధికార యంత్రాంగం తో యుద్ధ ప్రాతిపదికన చర్చించి ముసాయిదా రూపకల్పనకు కార్యాచరణ చేపట్టాలని న్యాయశాఖ కార్యదర్శి కి సూచన చేసినట్లు మంత్రి ఫరూక్ బుధవారం అమరావతి లో విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. ముసాయిదా బిల్లు తయారైన వెంటనే తదుపరి చర్యల కోసం రాష్ట్ర అడ్వకేట్ జనరల్ తో పాటు ఆర్థిక శాఖ రిమార్కులను పరిగణలోకి తీసుకొని బిల్లు ఆమోదం కోసం మంత్రి మండలి సమావేశం ముందుకు తీసుకువెళ్లడం జరుగుతుందని మంత్రి తెలిపారు.న్యాయవాదు ల సంక్షేమానికి, రక్షణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వం లోని కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో మరణించిన 1173 మంది న్యాయవాదుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ. 4 లక్షలు ప్రకారం మొత్తం రూ. 46.92 కోట్లు ఆర్థిక సాయం ను కూటమి ప్రభుత్వం విడుదల చేసిన విషయాన్ని మంత్రి ఫరూక్ గుర్తు చేశారు.


## ఇంటింటికీ కూటమి ప్రభుత్వం కార్యక్రమం 100శాతం పూర్తి చేసిన టీడీపీ నేతలు



**ప్రత్యేకంగా అభినందించి, సన్మానం చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్** అంకుశం న్యూస్,అనంతపురం,ఆగస్టు:5:1వ క్లస్టర్ లో 100% పూర్తి చేసిన బూత్ ఇన్ ఛార్జ్ లు,యూనిట్ ఇంచార్జ్ లు,నాయకులను అభినందించిన ఎమ్మెల్యే.నారాయణపురం లోని భువనేశ్వర్ నగర్ లో 1వక్లస్టర్ పరిధిలోని 4,5,7,8,9,10,11,12,18,23 భూత్ ఇన్ ఛార్జిలకు ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే.వీరిని స్ఫూర్తిగా తీసుకుని పని చేయాలని సూచించిన ఎమ్మెల్యే దగ్గుపాటి.అర్బన్ నియోజకవర్గం రాష్ట్రంలో టాప్ ప్లేస్ లో ఉండాలని,ఎవరు ఎంత కష్టపడుతున్నారన్నది పార్టీ గమనిస్తోందని, పార్టీ కోసం కష్టపడే వారికి ఎప్పటికీ ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## ఈ నెల 10న,పాలిటెక్నిక్ కోర్సుల్లో స్పాట్ అడ్మిషన్లు

**అంకుశం న్యూస్ ఉరవకొండ ఆగస్టు 5 :** ఉరవకొండ పరిధిలోని చిన్నముష్టూరు గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో డిప్లొమా ఇన్ ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిప్లొమా ఇన్ సివిల్ ఇంజినీరింగ్ కోర్సుల్లో మిగిలిన సీట్లకు స్పాట్ అడ్మిషన్లు ఆగస్టు 10న నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె. అష్రఫ్ అలీ తెలిపారు. పదో తరగతి ఉత్తీర్ణులై పాలిసెట్ పరీక్షకు హాజరుకాని విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రవేశాల కోసం ఒరిజినల్ విద్యార్హత ధ్రువపత్రాలు, రెండు సెట్ల జిరాక్స్ ప్రతులు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో కళాశాలకు హాజరు కావాలని కోరారు. మరిన్ని వివరాలకు ప్రిన్సిపాల్‌ను 9505504205 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ధర్మవరం ఎన్ డి ఏ కార్యాలయంలో బీజేపీ సమావేశం

**అంకుశం న్యూస్ ధర్మవరం, ఆగస్టు 05:--** ధర్మవరం నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీని గ్రామీణ స్థాయిలో మరింత పటిష్ఠంగా తీర్చిదిద్దే లక్ష్యంతో బుధవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో ధర్మవరం రూరల్ బీజేపీ అధ్యక్షులు గొట్లూరు చంద్ర అధ్యక్షతన రూరల్ బీజేపీ పతాధికారులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ మండల ఇన్‌చార్జ్ రమణమూర్తి, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలను గ్రామ గ్రామాన ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి పార్టీ పట్ల విశ్వాసాన్ని మరింత పెంపొందించాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు ప్రతి గ్రామంలో సమర్థవంతమైన నాయకత్వాన్ని తయారు చేయడమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని స్థానిక ప్రజాప్రతినిధులను పార్టీ నుంచే తీర్చిదిద్దే విధంగా కార్యాచరణ ఉండాలని, ప్రతి కార్యకర్త ప్రజలతో నిత్యం మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని దిశానిర్దేశం చేశారు. పార్టీ అభివృద్ధి కోసం క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేస్తే గ్రామీణ ప్రాంతాల్లో బీజేపీ మరింత బలపడుతుందని పేర్కొన్నారు. అనంతరం ధర్మవరం రూరల్ బీజేపీ ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా దర్శనమల ధనుంజయ, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులుగా గండ్లూరి ముత్యాలులను నియమించినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ మండల ఇన్‌చార్జ్ రమణమూర్తి, మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు వారికి ప్రశంసా పత్రాలు అందజేసి అభినందనలు తెలిపారు. పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసి ప్రజల్లో పార్టీని మరింత విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ నియామకాల పట్ల ధర్మవరం రూరల్ బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి వారు విశేష కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జేపీ మండల అధ్యక్షులు చంద్ర, మండల ఇన్చార్జి రమణమూర్తి, మండల ప్రధాన కార్యదర్శి చంద్ర మహేష్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు పోతుకుంట రాజు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు నందా నాయక్, చిరంజీవి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా 'నవోదయ ఫౌండేషన్ డే' వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్**

**ఆకట్టుకున్న యోగా డాన్స్, క్లాసికల్ నృత్య ప్రదర్శనలు**

**అంకుశం ప్రతినిధి హిందూపురం ఆగస్టు 5:** శ్రీ సత్యసాయి జిల్లా లేపాక్షిలోని జవహర్ నవోదయ విద్యాలయంలో బుధవారం 'నవోదయ ఫౌండేషన్ దే' వేడుకలు అత్యంత వేడుకగా, అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. ఉదయం 11:00 గంటలకు ప్రారంభమైన ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఎ. శ్యామ్ ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వేడుకలకు విద్యాలయ ప్రిన్సిపాల్ నాగరాజు అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభంలో ప్రిన్సిపాల్ నాగరాజు గారు స్వాగతోపన్యాసం చేస్తూ, నవోదయ విద్యాలయాల ఆవిర్భావం మరియు ఫౌండేషన్ డే ప్రాముఖ్యతను వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించడంలో నవోదయ సంస్థలు పోషిస్తున్న పాత్రను ఆయన కొనియాడారు. జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ... లేపాక్షి జవహర్ నవోదయ విద్యాలయ (జీవీఎ) విద్యార్థులు ౹ూజ, ఇంటర్మీడియట్ ఫలితాల్లో సాధించిన ప్రతిభను జిల్లా కలెక్టర్ అభినందించారు. జిల్లా వ్యాప్తంగా టెన్త్ క్లాస్ పాస్ శాతం 80% కాగా, జీవీఎ లేపాక్షి 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల హర్షం వ్యక్తం





చేశారు. జూడో క్రీడలో 24 మంది విద్యార్థులు జాతీయస్థాయికి ఎంపిక కావడంపై ప్రత్యేక ప్రశంసలు తెలిపారు. విద్య అంటే కేవలం పుస్తకాల సమాచారాన్ని భట్టీ పట్టడం కాదు, ఆలోచించడం, విశ్లేషించడం, కొత్త ఆవిష్కరణలు చేయడమే అసలైన విద్య అని పేర్కొన్నారు. తల్లిదండ్రులు, గురువులతో పాటు సమాజంలో సేవలు అందిస్తున్న ప్రతి ఒక్కరి పట్ల కృతజ్ఞత కలిగి ఉండాలని సూచించారు. ఉన్నత స్థాయికి ఎదిగిన తర్వాత సమాజానికి తమ వంతు సేవ చేయడం అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. పట్టు గూడు నుంచి సీతాకోకచిలుక సహజంగా బయటకు వచ్చినట్లే, జీవితంలో ఎదురయ్యే సవాళ్లను కష్టపడి జయించాలని, గెలుపుకు కుదరదారు లేవని స్పష్టం చేశారు.

**ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు**

ఫౌండేషన్ డే వేడుకల్లో భాగంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. జెఎన్వి మదనపల్లె విద్యార్థులు ప్రత్యేకంగా ఇంటూషన్ ప్రోగ్రామ్ ప్రదర్శించి సభను అలరించారు. జెఎన్వి లేపాక్షి విద్యార్థులు ప్రదర్శించిన రిథమిక్ యోగా డాన్స్ మరియు క్లాసికల్ డాన్స్ ప్రదర్శనలు సభలో విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఈ వేడుకల్లో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు వేమనారాయణ, డాక్టర్ వెంకట రమణ, రాజా రెడ్డి, మరియు రమణా రెడ్డి తదితరులు పాల్గొని విద్యార్థులకు తమ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి తహశీల్దార్ సౌజన్యలక్ష్మి ,పాఠశాల ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

## మైనారిటీలకు సామాజిక మౌలిక సదుపాయాలు సృష్టించడమే లక్ష్యం

**కేశినేని శివనా ద్ ప్రశ్నకు సమాధానం ఇచ్చిన మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు**




**అంకుశం ప్రతినిధి విజయవాడ ఆగస్టు 5** గత ఐదు సంవత్సరాలలో ప్రధానమంత్రి జన్ వికాస్ కార్యక్రమం కింద ప్రభుత్వానికి అందిన ప్రతిపాదనలు రాష్ట్రాల వారీగా ప్రాజెక్టుల వివరాలు పై మైనారిటీ మంత్రిత్వ శాఖను ఎంపీ చిన్ని ప్రశ్నించారు ఈ ప్రశ్నకు మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు సమాధానం ఇచ్చారు ఈ సందర్భంగాకేంద్ర మంత్రిరిజిజు సమాధానమిస్తూ ( ప్రధాన మంత్రి జన వికాస్ కార్యక్రమం అనేది కేంద్ర ప్రాయోజిత పథకం మరియు మైనారిటీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ యొక్క ప్రతిష్టాత్మక కార్యక్రమాలలో ఒకటి. దేశవ్యాప్తంగా గుర్తించబడిన మైనారిటీ జనాభా అధికంగా ఉన్న ప్రాంతాలలో సామాజిక మౌలిక సదుపాయాలను సృష్టించడం మరియు ప్రాథమిక పౌర సౌకర్యాలను బలోపేతం చేయడం ఈ పథకం లక్ష్యం. ఈ పథకం కింద చేపట్టే ప్రాజెక్టులు విద్య, ఆరోగ్యం, నైపుణ్యాభివృద్ధి, మహిళా కేంద్రీకృత సౌకర్యాలు, తాగునీరు మరియు పారిశుధ్యం, క్రీడలు, పునరుత్పాదక శక్తి మరియు ఇతర సామాజిక మౌలిక సదుపాయాల వంటి రంగాలను కవర్ చేస్తాయి అని అన్నారు గత ఐదు సంవత్సరాలలో రాష్ట్ర ప్రభుత్వాలు/కేంద్రపాలిత ప్రాంతాల పరిపాలనల నుండి అందిన ప్రతిపాదనల రాష్ట్రాల వారీ వివరాలు అందిందించినట్లు తెలియచేసారు ఈ పథకం దేశంలోని అన్ని జిల్లాల్లో అమలు చేయబడుతోంది. ఈ పథకం కింద, ౹ావీజీఎఖ మార్గదర్శకాల నిబంధనలకు లోబడి, 15 కిలోమీటర్ల పరిధిలో 25% కంటే ఎక్కువ మైనారిటీ జనాభా ఉన్న ప్రాంతాలలో ప్రాజెక్టులను ప్రతిపాదించవచ్చు. అర్హత గల ప్రాంతాలలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఉన్న డిమాండ్ ఆధారంగా, ఆయా రాష్ట్రం/కేంద్రపాలిత ప్రాంతం యొక్క ముఖ్య కార్యదర్శి అధ్యక్షతన ఉండే రాష్ట్ర స్థాయి కమిటీ (౹ూజ) అటువంటి ప్రతిపాదనలను సిఫార్సు చేస్తుంది. ఈ పథకం అర్హత గల జిల్లాల జిల్లా వారీ జాబితాను నోటిఫై చేయదు లేదా నిర్వహించదు. ౹ావీజీఎఖ మార్గదర్శకాలకు అనుగుణంగా, 15 కిలోమీటర్ల పరిధిలో 25% కంటే ఎక్కువ మైనారిటీ జనాభా అనే ప్రమాణం ఆధారంగా, ప్రాంత స్థాయిలో అర్హతను నిర్ణయిస్తున్నట్లు తెలిపారు

## మెగా డీఎస్సీపై వైసీపీ ఆరోపణల మీద ఎమ్మెల్యే దగ్గుపాటి ఆగ్రహం....



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 5** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకట ప్రసాద్ వైసిపి నాయకుల అసత్య ఆరోపణల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. చేతనైతే ఆధారాలతో మాట్లాడండి. లేదంటే సైలెంట్ గా కూర్చోండి నారాయణపురం గ్రామంలో ఇంటింటికీ కూటమి ప్రభుత్వం ఘన స్వాగతం పలికిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు భువనేశ్వర్ నగర్ లో ఇంటింటికీ వెళ్లి పథకాలు వివరించిన ఎమ్మెల్యే అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు, అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి జరుగుతోంది. కక్షలు కార్పణ్యాలు తీర్చుకునే గొడ్డలి పార్టీ కాదు ప్రజా క్షేమం కోరే కూటమి పాలన ఎమ్మెల్యే దగ్గుపాటి గత ప్రభుత్వంలో విద్యావ్యవస్థను నాశనం చేశారు. అలాంటి శాఖను మంత్రి నారా లోకేష్ ఛాలెంజ్ గా తీసుకున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు మించిన స్థాయిలో బడులను మార్చారు, 16347ఉపాధ్యాయ పోస్టులను ఎలాంటి వివాదం లేకుండా భర్తీ చేశారు కానీ దానిపై ఇప్పుడు వైసీపీ నాయకులు రాద్ధాంతం చేస్తున్నారు. రాయలసీమ ప్రాజెక్టులను ఏరోజైనా పట్టించుకున్నారా అని నిలదీత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో నేడు రాయలసీమ హార్టికల్చర్ హబ్ గా మారుస్తున్నారు. లక్షల కోట్ల పెట్టుబడులు రాయలసీమకు తీసుకొచ్చారు నిరాధార ఆరోపణలు మానుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వైసీపీ నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేశాడు.

## డ్రాఫ్ట్ బీసీ రక్షణ చట్టంపై రాష్ట్రస్థాయి సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



**అంకుశం న్యూస్, కదిరి,ఆగస్టు:5:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బీసీల హక్కుల పరిరక్షణ,సామాజిక న్యాయం సంక్షేమాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రతిష్ఠాత్మకంగా రూపొందిస్తున్న డ్రాఫ్ట్ బీసీ రక్షణ చట్టంపై అభిప్రాయాలు,సూచనలు స్వీకరించేందుకు విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి సమావేశంలో కదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు బీసీ సంక్షేమ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత ఒ జౌళి శాఖ మంత్రి శ్రీమతి ఎస్.సవిత అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో బీసీ రక్షణ చట్టానికి సంబంధించిన పలు అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ మాట్లాడుతూ,బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా రాజకీయ హక్కులకు మరింత బలమైన చట్టపరమైన రక్షణ కల్పించేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుండటం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని బీసీ వర్గాల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని సమగ్ర చట్టాన్ని తీసుకురావాలన్న ప్రభుత్వ సంకల్పానికి తన సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు,ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ప్రజాప్రతినిధులు, బీసీ సంక్షేమానికి సంబంధించిన పలువురు ప్రముఖులు పాల్గొని తమ విలువైన సూచనలు,అభిప్రాయాలను వెల్లడించారు.

## మా వివాహానికి వచ్చి ఆశీర్వదించండి

**చంద్రబాబు నాయుడు ని కలిసి తమ కుమారుడు, కుమార్తెల వివాహానికి ఆహ్వానించిన టీడీపీ జిల్లా అధ్యక్షుడు పూల నాగరాజు , గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం**



**అంకుశం న్యూస్ అనంతపురం ఆగస్టు 5** విజయవాడలోని ముఖ్యమంత్రి నివాసంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గారిని అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు , గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మర్యాదపూర్వకంగా కలిశారు. పూల నాగరాజు గారి కుమారుడు, గుమ్మనురు జయరాం కుమార్తె వివాహం ఆగస్టు 30న జరగనున్న నేపథ్యంలో వివాహ ఆహ్వాన పత్రికను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి అందజేసి, కుటుంబ సమేతంగా విచ్చేసి నూతన వధూవరులను ఆశీర్వదించాలని ఆహ్వానించారు. ఆహ్వానాన్ని సాదరంగా స్వీకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వధూవరులకు ముందస్తుగా శుభాకాంక్షలు తెలియజేసి, వారి దాంపత్య జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

# ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, జిల్లా శాఖకు నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

**జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన సభ్యులు**

**అంకుశం న్యూస్అనంతపురము, ఆగస్టు 5:-** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురము జిల్లా శాఖ పాలకసమితి పదవీకాలం ముగియనున్న నేపథ్యంలో, నూతన కార్యవర్గ ఎన్నికలు మరియు వార్షిక సర్వసభ్య సమావేశం ఈ ఏడాది ఏప్రిల్ 29న కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఎన్నికల అధికారి జి. రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించబడింది. నూతన కార్యవర్గంలో సభ్యులుగా ఎన్నిక కావడానికి నాలుగు ప్యానెల్‌ల నుంచి మొత్తం 44 మంది నామినేషన్లు దాఖలు చేశారు. ప్రపంచంలోనే అతిపెద్ద మానవతా సేవా సంస్థ అయిన రెడ్ క్రాస్‌లో సేవాభావానికే ప్రాధాన్యం ఉండాలని, ఎన్నికలు వివాదాలకు దారితీయకుండా ఏకాభిప్రాయంతో కార్యవర్గాన్ని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెడ్ క్రాస్ శాఖతో పాటు జిల్లా కలెక్టర్ మరియు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఓ. ఆనంద్,సూచించారు. ఈ మేరకు అన్ని ప్యానెల్‌ల ప్రతినిధులతో రెండు దఫాలుగా సమావేశాలు నిర్వహించి, పరస్పర అవగాహనతో 11 మంది సభ్యులతో నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అనంతరం సభ్యులలో ముగ్గురిని చైర్మన్, వైస్ చైర్మన్, ట్రెజరర్‌లుగా ఎన్నుకొని ప్రమాణ స్వీకారం చేశారు. ఈ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్, అధికారికంగా ధృవీకరించారు. నూతన కార్యవర్గంలో డా. గజ్జల లక్ష్మణ ప్రసాద్ చైర్మన్‌గా, ప్రొఫెసర్ డా. గీతా బాల వైస్ చైర్మన్‌గా,





సుంకర రమేష్ ట్రెజరర్‌గా ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా డా. కె. లక్ష్మీనారాయణ, ఎం.జి. ఎరన్న, డా. ఓ. మనోరంజన్ రెడ్డి, ఆలంబన జనార్ధన్, భిసతి భరత్, దాసరి భరత్ కుమార్, వి.కె. శ్రీవాణి మరియు విష్ణుప్రియ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులు బుధవారం జిల్లా కలెక్టర్ మరియు జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు ఓ. ఆనంద్, ని వారి ఛాంబర్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నూతన కార్యవర్గాన్ని అభినందిస్తూ, వైద్య, విద్య, వ్యాపార, సామాజిక సేవ తదితర విభిన్న రంగాలకు చెందిన అనుభవజ్ఞులు ఒకే వేదికపై కలసి సమర్థవంతమైన కార్యవర్గంగా ఏర్పడటం అభినందనీయమని పేర్కొన్నారు. సభ్యులందరూ సమిష్టి భావంతో పనిచేస్తూ రెడ్ క్రాస్ సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని సూచించారు. అదేవిధంగా, ఈ నెల 30వ తేదీన నిర్వహించనున్న "చేయూత" ఉచిత కృత్రిమ చేతుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచిస్తూ, వీలు చూసుకుని త్వరలోనే ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, అనంతపురము జిల్లా శాఖ కార్యాలయాన్ని సందర్శిస్తానని తెలిపారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ, జిల్లా పరిపాలన అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, రక్తదానం, ప్రథమ చికిత్స శిక్షణ, విపత్తు నిర్వహణ, ఆరోగ్య సేవలు, యువజన సేవా కార్యక్రమాలు, దివ్యాంగుల సంక్షేమ కార్యక్రమాలు మరియు ఇతర మానవతా సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరవేసేందుకు సమిష్టిగా కృషి చేస్తామని పేర్కొన్నారు.

## రజకుల సమస్యల పరిష్కారం కోసం కృషి

**రాష్ట్ర ఎస్ సీ సాధన కోర్ కమిటీ నాయకులు ఏ. ముత్యాలప్ప**



**అంకుశం న్యూస్ ధర్మవరం ఆగస్టు 5** రాష్ట్ర వ్యాప్తంగా రజక సోదరుల సమస్యలు పరిష్కారం కోసం తాము కృషి చేస్తామని రాష్ట్ర ఎస్ సీ సాధన కోర్ కమిటీ సభ్యులు ఏ. ముత్యాలప్ప పేర్కొన్నారు. ఈనెలలో చలో అమరావతి కార్యక్రమం చేపట్టి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు గారికి తమ సమస్యలు విన్నవించు కోవడం జరుగుతుందని అ. న్నారు ధర్మవరం లో బుధవారం జరిగిన సమావేశం లో ఆయన మాట్లాడుతూ రజక కుటుంబాలకు చెందిన పిల్లలు బాగా చదువుకుని ఉన్నత విద్యావంతులు కావాలని కోరారు. ఈ సమావేశం లో సత్య సాయి జిల్లా కార్యదర్శి సాయి శీనా,చిలమత్తురు శ్రీ రాములు, తలుపుల నారాయణ, గోరంట్ల రామచంద్ర శివ పురం రామన్న మడకశిర రాజశేఖర్ ధర్మవరం మృత్యుశీజయ, హిందూపురం నాగరాజు వేమ నారాయణ తనకల్లు, కదిరి చంద్రశేఖర్ లేపాక్షి నాగరాజు పెనుకొండ శ్రీ నివాసులు బేకరీ నాగరాజు ఓబుళం పల్లి అది తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా సీనియర్ నాయకులని ఘనంగా సన్మానించారు. అనంతరం కో కన్వీనర్ లను నియమించారు.

# లేపాక్షిలో జిల్లా కలెక్టర్ విస్తృత పర్యటన

**తహసీల్దార్ కార్యాలయంలో ఇంకుడు గుంత నిర్మాణానికి భూమి పూజ**

**జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్**

**అంకుశం న్యూస్ హిందూపురంఆగస్టు 5:** శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ. శ్యామ్ ప్రసాద్ బుధవారం లేపాక్షి మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. వర్షపు నీటి యాజమాన్యం – ఇంకుడు గుంతకు భూమి పూజ... వర్షపు నీటిని భూగర్భంలోకి మళ్లించి నిల్వ చేసేందుకు వీబీజీ రామ్ జీ (ఎదీ+ ౹ూవీ +) కార్యక్రమంలో భాగంగా, లేపాక్షి తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న ఇంకుడు గుంత నిర్మాణానికి జిల్లా కలెక్టర్ భూమి పూజ నిర్వహించారు. నీటి సంరక్షణలో భాగంగా ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో వర్షపు నీటిని నిల్వ చేసే వ్యవస్థలను బలోపేతం చేయాలన్నారు.

లేపాక్షి తహసీల్దార్‌కు జిల్లా కలెక్టర్ అభినందనలు...

తహసీల్దార్ కార్యాలయ భవనం, ఆవరణ పరిశుభ్రత మరియు రికార్డు రూమ్‌లో రికార్డులను అత్యంత పద్ధతిగా, పర్ఫెక్ట్‌గా మెయింటెన్ చేయడం పట్ల లేపాక్షి తహసీల్దార్‌ను, రెవెన్యూ సిబ్బందిని జిల్లా కలెక్టర్ అభినందించి ప్రశంసించారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు, రికార్డులను పక్కాగా భద్రపరచడంలో లేపాక్షి తహసీల్దార్ కార్యాలయం ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. ఇదే పనితీరును ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.

తహసీల్దార్ కార్యాలయం ఒ రికార్డుల తనిఖీ...

అనంతరం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, కార్యాలయ పనితీరుతో పాటు రికార్డు గదిని నిశితంగా పరిశీలించారు.

ఈ కార్యక్రమంలో లేపాక్షి తహశీల్దార్ సౌజన్య లక్ష్మి,ఎంపిడిఓ,పంచాయతీ కార్యదర్శి సావిత్రి,డిప్యూటీ తహసీల్దార్,రెవెన్యు సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వం- మాజీఎమ్మెల్యే సత్తి






**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని, ముఖ్యంగా ఇటీవల నిర్వహించిన డీఎస్సీ–2025లో అక్రమాలు,పారదర్శకత లేని నియామకాలు జరిగాయని అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి తీవ్రంగా విరుచుకు పడ్డారు.మంగళవారం అనపర్తిలో డీఎస్సీ 2025 అవకతవకలు, విద్యాదీవెన, వసతిదీవెన బకాయిలు, నిరుద్యోగ భృతి హామీల అమలుపై అనపర్తి వైయస్ఆర్‌సీపీ నియోజకవర్గ నాయకులతో ఏర్పాటు చేసిన టౌన్ హాల్ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీఎస్సీ నిర్వహణ బాధ్యతలను ప్రభుత్వ వ్యవస్థలకు కాకుండా ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించడం తద్వారా ప్రశ్నాపత్రాల లీకేజీకి, అనేక నిర్వహణ లోపాలకు తావిచ్చారని విమర్శించారు. ముఖ్యంగా స్పోర్ట్స్ కోటా నియామకాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగాయని దుయ్యబట్టారు.రాష్ట్ర,జాతీయ స్థాయిలో బంగారు పతకాలు సాధించిన అర్హులైన క్రీడాకారులను పక్కనపెట్టి, కేవలం ఇంటర్ కాలేజీ, డిస్ట్రిక్ట్ పోటీల్లో పాల్గొన్న సర్టిఫికెట్లు ఉన్నవారికి ఉద్యోగాలు కట్టబెట్టారని సూర్యనారాయణ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.డీఎస్సీ లీకేజ్, అక్రమాలకు పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని మాజీ ఎమ్మెల్యే డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా ప్రతి నిరుద్యోగికి నెలకు రూ.3 వేలు చొప్పున ఏడాదికి రూ.36 వేలు నిరుద్యోగ భృతి అందిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక ఆ హామీని పూర్తిగా విస్మరించారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి డీఎస్సీ అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బకాయిపడ్డ ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను తక్షణమే విడుదల చేయాలని, నిరుద్యోగ భృతి హామీని నెరవేర్చాలని డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అనపర్తి, బిక్కవోలు, రంగంపేట,మండల కన్వీనర్లు సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), పోతుల ప్రసాద్ రెడ్డి (బుజ్జి), నల్లా శ్రీను, అద్దంకి ముక్తేశ్వరరావు, కొండేటి భీమేష్, బొడ్డు ముత్యాలరావు, ఇమ్మంది విజయ కుమారి, నందిక ప్రమీల, పేపకాయల వెంకటరమణ, కొల్లాటి ఇజ్రాయిల్, వెలగల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

# ట్రాన్స్జెండర్ల స్థిర నివాసాల కల్పన కోసం
# ఇళ్ల స్థలాల పరిశీలించిన ఎస్పి పి. జగదీష్





**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 5** ఉప్పరపల్లి శివార్లలో... జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో "క్షేత్ర స్థాయి పర్యటన" స్థానిక రెవెన్యూ, తదితర ప్రభుత్వ విభాగాలతో పాటు పరిశీలనకు వెళ్లిన ఆర్డీటీ ప్రతినిధులు ట్రాన్స్జెండర్ల సగర్వ జీవనానికి పునాదులు వేస్తున్న అనంతపురం జిల్లా పోలీస్ శాఖ అనంతపురం జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, వినూత్నంగా చేపట్టిన "చేతన... సన్మార్గం వైపు అడుగులు... సగర్వ జీవనానికి పునాదులు" కార్యక్రమంలో భాగంగా ఈరోజు అత్యంత కీలకమైన అడుగు పడింది. సమాజంలో ఆదరణకు దూరమైన ట్రాన్స్జెండర్లు మరియు షికారీ సామాజిక వర్గాల వారికి శాశ్వత స్థిర నివాసం ఏర్పాటు చేసేందుకు ఉప్పరపల్లి శివార్లలో లిజిల్లా ఎస్పీ జగదీష్ రెవెన్యూ అధికారులతో కలిసి స్వయంగా క్షేత్రస్థాయిలో హౌసింగ్ కోసం స్థల పరిశీలన జరిపారు. క్షేత్రస్థాయి స్థల పరిశీలన స్థల లభ్యత ఉ అనుకూలతల పరిశీలన ఉప్పరపల్లి శివార్లలోని ప్రభుత్వ భూములను పరిశీలించిన ఎస్పీ గారు, నివాస గృహాల నిర్మాణానికి అనువైన వాతావరణం, రవాణా సౌకర్యాలు మరియు భూమి సరిహద్దులపై రెవెన్యూ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. వేగవంతంగా భూకేటాయింపు చర్యలు స్థల పరిశీలన అనంతరం, వీలైనంత త్వరగా సర్వే ప్రక్రియ పూర్తి చేసి, అర్హులైన ట్రాన్స్జెండర్లు మరియు షికారీ కుటుంబాలకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేసేలా చర్యలు వేగవంతం చేయాలని రెవెన్యూ విభాగాన్ని కోరారు. జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, వెల్లడి "సమాజంలో వెనుకబడిన ట్రాన్స్జెండర్లు, షికారీలు ఆత్మగౌరవంతో, సగర్వంగా జీవించాలనే లక్ష్యంతోనే 'చేతన' కార్యక్రమాన్ని చేపట్టాం. ఈ రోజు జరిపిన స్థల పరిశీలన వారి జీవితాల్లో స్థిరత్వానికి మొదటి మెట్టు. వారికి శాశ్వత నివాసం కల్పించి, సన్మార్గంలో సమాజ ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడమే మా ముఖ్య ఉద్దేశం అన్నారు అనంతపురం జిల్లా ఎస్పీ, పి.జగదీష్. ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ అధికారులు, రెవెన్యూ అధికారులు, ఆర్డీటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించాలి





జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

**అంకుశం న్యూస్అనంతపురం, ఆగస్టు 5:-** పరిశ్రమల స్థాపనతోనే జిల్లా అభివృద్ధి సాధ్యమవుతుందని కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు 70,వ జిల్లా పరిశ్రమల ఎక్స్ పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మాట్లాడుతూ...పరిశ్రమల స్థాపనతోనే జిల్లాలో అభివృద్ధి సాధ్యమవుతుందని అధికారులు పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో నూతన పరిశ్రమలు స్థాపించేందుకు అనుమతులకు సంబంధించి ఇప్పటి వరకు 68 దరఖాస్తులు రాగా అందులో 48 దరఖాస్తులకు ఆమోదం తెలపడం జరిగింది. రెండు దరఖాస్తులను వివిధ కారణాల వల్ల తొలగించడం జరిగింది మిగిలిన 18 దరఖాస్తులను త్వరలో పరిష్కరిస్తామని పరిశ్రమల శాఖ జిఎం కలెక్టర్ కు తెలిపారు. ఏడాది జిల్లాలో 20 యూనిట్లకు గాను పెట్టుబడి రాయితీ 1,88,94,691 రూపాయలు కాగా ఇందులో విద్యుత్ శక్తి రాయితీ రెండు యూనిట్లకు 47,531 రూపాయలు. ఇందులో మొత్తం రూ .1.89,42,222 రాయితీ ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో భారీ మరియు అతి భారీ పరిశ్రమల స్థాపనకు వివిధ నిర్మాణ దశలలో ఉన్న సిల్వర్ స్పార్క్ సుగుణ స్పాంజ్ ప్రైవేట్ లిమిటెడ్, సరళ ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్, పరిశ్రమలు త్వరితగతిన పూర్తయ్యేందుకు చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో వివిధ నూతన పరిశ్రమల నిర్మించేందుకు స్థలం కేటాయించడం జరిగిందని వీటికి సంబంధించి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించాలన్నారు. ఏపీ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీకి గార్లదిన్నె మండలంలోని కణంపల్లె లో భూమి అడగడం జరిగిందని అందుకు సంబంధించి (డిపిఆర్) డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ ను త్వరగా తయారు చేసి తమకు పంపాలని హార్టికల్చర్ అధికారులకు సూచించారు. విశ్వకర్మ స్కీమ్ కు అర్హులైనటువంటి దరఖాస్తుదారులకు శిక్షణ ఇచ్చి వారికి అవసరమైన రుణాలు మంజూరు చేయాలని ఎల్ డి ఎం కు సూచించారు. రుణాల మంజూరు లో బ్యాంకు అధికారులు నిర్లక్ష్యం చేయకుండా అర్హులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు దాదాపు 70 ఇండస్ట్రీస్ అండ్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాలు నిర్వహించడం జరిగిందని, ఈ సమావేశాలు ప్రతినెలా క్రమం తప్పకుండా నిర్వహించి మరిన్ని నూతన పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించి జిల్లా అభివృద్ధికి కృషి చేయాలని వివిధ శాఖల అధికారులకు సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో పలు అంశాలపై జిల్లా కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి .విష్ణు చరణ్, పరిశ్రమల శాఖ జిఎం, లీడ్ బ్యాంకు మేనేజర్, ఉద్యానవన శాఖ, డిఆర్డిఏ పిడి శైలజ, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం: ఎన్నికల కమిషన్



**అంకుశం న్యూస్,ఆంధ్రప్రదేశ్, ఆగస్టు: 5** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు ఇంకా రెండు నెలల సమయం పట్టే అవకాశం ఉందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్(ఎస్ ఇ సి) అనిల్ చంద్ర పునేఠా తెలిపారు. ఓటరు జాబితా, రిజర్వేషన్లు, కోర్టు కేసులు వంటి కీలక అంశాలపై స్పష్టత వచ్చిన తర్వాతే ఎన్నికల ప్రక్రియ ముందుకు సాగే అవకాశం ఉందని పేర్కొన్నారు. అయితే ఎన్నికలు ఆలస్యమైనా, ఎన్నికల నిర్వహణకు అవసరమైన అంతర్గత ఏర్పాట్లను ఇప్పటికే ప్రారంభించినట్లు వెల్లడించారు.

## జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తో ఎమ్మెల్యే దగ్గుపాటి భేటి

నగరంలో అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చ

డంపింగ్ యార్డ్,వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ అంశాలపై చర్చ



**అంకుశం న్యూస్, అనంతపురం,ఆగస్టు:5:** అనంతపురం నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి (కలెక్టర్) ఓ.ఆనంద్ తో అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ భేటీ అయ్యారు. బుధవారం ఉదయం ఆయన కలెక్టరేట్ కు వెళ్లి ప్రత్యేక అధికారి ఆనంద్ తో పలు అంశాల గురించి చర్చించారు.నగరంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,పారిశుద్ధ్యం,డంపింగ్ యార్డ్ వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు.ఇప్పటికే జరుగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసేలా అధికారులకు ఆదేశాలిస్తామని కలెక్టర్ అన్నారు.ఇంకా చేపట్టాల్సిన పనులకు సంబంధించిన నిధులు కూడా వచ్చేలా చూస్తామని కలెక్టర్ తెలిపారు.డంపింగ్ యార్డ్ లో చెత్త తరలింపు గురించి ప్రత్యేకంగా మాట్లాడారు.ఈ పనులు వేగవంతం సాగుతున్నాయని ఫ్రెష్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటుకు స్థలం సిద్ధం చేసేలా చూస్తామన్నారు.అలాగే పార్కు నిర్మాణానికి సంబంధించి కూడా కొన్ని అంశాలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు.వర్షాకాలం నేపథ్యంలో నడిమి వంక,మరువ వంక పరిసర ప్రాంతాల్లో ఎక్కడా నీటి ప్రవాహానికి ఇబ్బంది లేకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపడుతున్నట్టు కలెక్టర్ తెలిపారు.అలాగే ఎమ్మెల్యే దగ్గుపాటి చెప్పిన అంశాలపై సానుకూలంగా స్పందించారు.

## బీసీ హాస్టల్లో సీట్లు పెంచాలి


**డి. డి కుష్బూ కొఠారి ని కోరిన జేఏసీ నేత అమర్ యాదవ్...**



**అంకుశం న్యూస్, అనంతపురం, ఆగస్టు : 5** భారత దేశంలోనే కరువు జిల్లాలో అనంతపురం జిల్లా రెండో స్థానం దక్కింది అలాంటి కరువు జిల్లాలో బడుగు బలహీన వర్గాల ప్రజలు ఎక్కువమంది ఉన్నారని ఈ కరువు జిల్లాలో 60 శాతం మంది బీసీ జనాభా కలిగి ఉన్నరని ఈ జిల్లా లో బీసీ హాస్టల్ లలో విద్యార్థులకు రద్దీకి కనుగుణంగా బిసి హాస్టల్ సీటు పెంచాలని ఆంధ్ర ప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు వెనుక బడిన తరగతుల శాఖ జిల్లా అధికారి కుష్బూ కొఠారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా స్టూడెంట్ జేఏసీ జిల్లా అధ్యక్షులు అమర్ యాదవ్ మాట్లాడుతూ బీసీ లు ఆర్థిక పరిస్థితులు కూడా అంతంత మాత్రమే. ఈ బీసీ వర్గాల ప్రజలు ప్రైవేట్ కార్పొరేట్ ప్రైవేటు విద్యాసంస్థలలో అధిక ఫీజులు ఉండటం వల్ల వారి పిల్లలను బాగా చదివించుకోలేకున్నారు. పిల్లలు విద్యావంతులు కావాలని ఉద్దేశంతో పిల్లలను నగరంలో ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి, హాస్టల్లో సీట్లు లేక చాలా ఇబ్బందులు గురవుతున్నారు. తమరు దయవుంచి విద్యార్థుల రద్దీకి అనుగుణంగా జిల్లాలో ఉన్న ప్రతి బీసీ హాస్టల్లో 30 నుండి 40 సీట్లు పెంచాలని మనవి చేస్తూ పేద విద్యార్థుల సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. డిడి కుష్బూ కొఠారి విద్యార్థి నేతలతో మాట్లాడుతూ తమ డిమాండ్లను ఉన్నత అధికారుకుల ఇసుక తీసుకెళ్లి బీసీ సంక్షేమ హాస్టల్లో సీట్లు పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయ్, రాజేష్, మురళి రెడ్డి, హర్ష, చిన్నకేశవులు, జస్వంత్, తదితర విద్యార్థి నేతలు పాల్గొన్నారని జేఏసీ నేత అమర్ యాదవ్ తెలిపారు.

## డీఎస్సీ అక్రమాలపై తోట ఆధ్వర్యంలో వైసీపీ రిలే నిరాహార దీక్షలు

10న బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు పిలుపు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ ఆగస్టు 05:** డీఎస్సీ నియామకాల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ సీబీఐ విచారణ చేపట్టాలని, అలాగే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండపేటలో రిలే నిరాహార దీక్షలు నిర్వహించనున్నట్లు ఆ పార్టీ నాయకులు తెలిపారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు ఆధ్వర్యంలో మండపేట మున్సిపల్ కార్యాలయం ఎదురుగా ఈ దీక్షలు ఆగస్టు 6 నుంచి 9వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగనున్నాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 6న మండపేట రూరల్ మండలం నాయకులు, కార్యకర్తలు, 7న రాయవరం మండలం నాయకులు, 8న కపిలేశ్వరపురం మండలం నాయకులు, 9న మండపేట పట్టణ నాయకులు, పార్టీ శ్రేణులు పాల్గొంటారని నిర్వాహకులు వెల్లడించారు. అలాగే ఆగస్టు 10వ తేదీ ఉదయం 10 గంటలకు మండపేటలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి భారీ బైక్ నిరసన ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. పార్టీ శ్రేణులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.